క్లుప్తంగా

రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రం లో ఆదివారం సిమెంట్ రోడ్డు నిర్మాణం పను లను సర్పంచ్ స్వామి ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకా ప్రతి వీధి సిమెంట్ రోడ్డుగా మారిందన్నారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో చౌదరిగూడ దశ మారి పోయిందని అన్నారు. గ్రామస్తులు సహకరిస్తే మరిన్ని అభివృద్ధి పనులను చేపడుతామ న్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు సయ్యద్ హఫీజ్, నాయకులు నర్సింగ్ రావు, వెంకటేశ్, అజ్మీర్ పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న జాతర



బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

శంకర్‌పల్లి: మండలంలోని జనవాడ గ్రామం లో ఆదివారం మల్లిఖార్జున స్వామి కల్యాణ (జాతర)మహోత్సవం ఎంతో ఘనంగా జరి గింది. గ్రామంలోని ప్రజలు ఉదయం నుంచే స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి ఇంటి నుంచి స్వామివారికి భక్తులు బోనం, నైవేద్యా లను సమర్పించారు. గ్రామంలోని పురవీధుల గుండా బోనాల ఊరేగింపు అంగరంగ వైభవం గా జరిగింది. ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల ఆటలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. జాతర ఉత్సవం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిం చేలా ఎంతో ఘనంగా జరిగింది. జాతరకు గ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసా దాలు స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి సహకరించండి

బీఆర్ఎస్ యువజన విభాగం మండల నాయకుడు పాండురంగారెడ్డి



బోరు పనులను ప్రారంభిస్తున్న కమిటీ సభ్యులు

శంకర్‌పల్లి: దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని శంకర్‌పల్లి బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు జూల కంటి పాండురంగారెడ్డి పేర్కొ న్నారు. ఆది వారం శంకర్‌పల్లి అయ్యప్ప దేవాలయంలో బుర్జులకాడి శ్రీరాములు తండ్రి అంజయ్య, సుగుణ జ్ఞాపకార్థం బోర్‌వెల్స్ కృష్ణస్వామిగౌడ్ సహకారంతో ఉచితంగా బోరును వేయిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. అయ్యప్ప దేవాలయం అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం చేయా లన్నారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి మాజీ ఉప సర్పంచ్ సాత ప్రవీన్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు మిర్యాల శ్రీనివాస్, దండు మోహన్, విశ్వేశ్వర్, జంగయ్య, శ్రీనివాస్, పాండు తదిత రులు పాల్గొన్నారు.

'ఇంటింటికీ తెలుగుదేశం' విజయవంతం చేయండి

టీడీపీ నేత సుభాష్‌యాదవ్



సమావేశమైన టీడీపీ నాయకులు

మొయినాబాద్: ఇంటింటికీ తెలుగుదేశం కార్య క్రమాన్ని అన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని టీడీపీ చేవెళ్ల పార్లమెంటు నియోజక వర్గం పరిశీలకుడు గూడెం సుభాష్‌యాదవ్ అన్నారు. ఆదివారం మొయినాబాద్ మండల కేంద్రంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్ర మంపై పార్టీనాయకులు, కార్యకర్తలతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో టీడీపీ చేసిన అభివృ ద్ధి, అందించిన సంక్షేమ పథకాలను ఇంటిం టికి తిరిగి ప్రచారం చేయాలన్నారు. సోమవారం మొయినాబాద్‌లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభిస్తామ న్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలంతా అన్ని గ్రామాల్లో తిరుగుతూ ప్రచారం చేప ట్టాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ కొమ్మిడి వెంకట్‌రెడ్డి, నాయకులు ఆకుల పద్మా రావు, మాణిక్యం, యాదయ్యగౌడ్, రాజుగౌడ్, వెంకటేష్‌ముదిరాజ్, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, రాఘవరెడ్డి, హరీష్, జంగయ్యయాదవ్ తది తరులు పాల్గొన్నారు.

హోలీని ఇలా జరుపుకొందాం



నరెడ్లగూడ గ్రామ సమీపంలో విరగబూసిన మోదుగ పూత



షాబాద్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న రంగులు

పూలతో తయారు చేసిన రంగులే మేలు



రంగులు పిచికారీ చేసే ప్లాస్టిక్ డబ్బాలు

షాబాద్: హోలీ పండుగ రానే వచ్చింది. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లు కుంటారు. కృత్రిమ రంగులను వినియోగించడంతో ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయి. ప్రకృతి సిద్ధమైన రంగులను వినియోగిస్తే పర్యావరణ పరిర క్షణతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఈ నెల 7వ తేదీన హోలీ పండుగ జరుపుకోనేందుకు యువ కులు సిద్ధమవుతున్నారు. ఆనందలా హోలీలో అప శృతులకు కారణమయ్యే కృత్రిమ రంగులకు దూరం గా ఉండడమే మేలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. కృత్రిమ రంగుల వినియోగం మితిమిరితే పర్యా వరణం కూడా దెబ్బతింటుందని అంటున్నారు. మార్కెట్‌లో లభించే నకిలీ రంగుల వాడకంతో అన ర్థాలు తెచ్చుకోకుండా జాగ్రత్తలు పాటిస్తే పండగ రోజు మధురస్మృతులను సొంతం చేసుకోవచ్చు. రసాయనాలు ఎక్కువగా ఉన్న రంగులు వాడకంతో జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తు న్నారు. రసాయన రంగులతో చర్మానికి, కళ్లకు హాని జరిగే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. వ్యవసాయ పొలాల గట్లపై లభించే మోదుగ పూవ్వులతో ప్రకృతి సిద్ధమైన రంగులు తయారు చేసుకోవచ్చు. పూవ్వులు, ఆకులను ఉపయోగించి పలు రంగులను తయారు చేసుకోవచ్చు. బంతిపూ లతో కూడా సులభంగా రంగు తయారు చేసుకో వచ్చు. చెట్ల ఆకులు, పూలతో సహజ సిద్ధమైన రం గులు తయారు చేసుకోవడం మేలని డాక్టర్లు సూచించారు.

రంగేళి చిట్కాలు తెలుసుకుందాం..

పొలాల్లో, అటవీ ప్రాంతాల్లో విరివిగా దొరికే బంతి, మోదుగు, తంగెడు, మందార పూల నుంచి, వేప, గుంటగలగరాకు, సరస్వతీఆకు, నల్లమద్ది, పనస, బెరడు నుంచి కూడా హోలీ రంగులను తయారు చేసుకోవచ్చు. బకెట్ నీటిలో చెంచాడు పసుపు, చిటి కెడు సున్నం కలిపితే నారింజ రంగు సిద్ధమవుతుం ది. దుస్తులు ఉతికే నీలంతో రంగు తయారు చేసుకోవచ్చు. టేకు చెట్ల పండు ఆకులను నీటిలో నానబెట్టి రంగు తయారు చేసుకోవచ్చు. బీట్రుట్ తొక్కలు, గోరింటాకును నీటిలో నానబెట్టి రంగు తయారు చేసుకోవచ్చు. సహజ సిద్ధమైన రంగుల తయారీతో పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా వ్యాధుల బారి నుంచి తప్పించుకోవచ్చని పలువురు నిపుణులు సూచిస్తున్నారు.

ప్రశాంతంగా గురుకుల కళాశాలల ప్రవేశ పరీక్ష



ప్రవేశ పరీక్షను పరిశీలిస్తున్న సమన్వయాధికారి శారదావెంకటేష్

మొయినాబాద్: సాంఘీక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలల్లో ఇంటర్ ప్రవేశాలకు ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మండలంలోని చిలుకూరు గురుకులం, శంకర్‌పల్లి గురుకుల కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేం ద్రాల్లో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష జరిగింది. చిలుకూరు పరీక్ష కేంద్రంలో 480 మంది విద్యార్థులకు గాను 450 మంది విద్యార్థులు హాజరయ్యారు. అలాగే, శంకర్‌పల్లి గురుకులంలో 245 మంది విద్యార్థులకు గాను 217 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. పరీక్ష కేంద్రాలను సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రాంతీయ సమన్వ యాధికారి శారదావెంకటేశ్ సందర్శించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష సజావుగా జరిగింది.

ఎస్సీ వర్గీకరణపై మాటమార్చిన బీజేపీ

సంగ్రామ యాత్రలో ఎమ్మార్పీఎస్ శ్రేణుల ధ్వజం



మాల్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ శ్రేణుల పాదయాత్ర

యాచారం: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మాల్ కేంద్రం నుంచి ఎమ్మార్పీఎస్ శ్రే ణులు మాదిగల సంగ్రామ పాదయాత్ర చేపట్టారు. మాల్, నల్లవెల్లి గ్రామాల మీదుగా పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరి గిన సభల్లో నాయకులు మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వస్తే ఎస్సీ (ఏబీసీడీ) వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మాటమార్చిందని అన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనైనా ఎస్సీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నర్సిం హ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి శేఖర్, యాచారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మహేష్, నాయకులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులతో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తదితరులు

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొందుర్గు: యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. చౌదరిగూడ ప్రీమి యర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఫైనల్‌కు చేరుకుంది. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఫైనల్ మ్యాచ్‌లో తలపడుతున్న క్రీడాకారులను పరి చయం చేసుకొని, మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని, క్రీడాకారులు గెలుపో టములను సమానంగా భావించాలని సూచిం చారు. ఓటమి గెలుపునకు నాందిగా భావించి క్రీడలను స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగిం చాలన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసికోల్లాసం పెంపొందుతుందన్నారు. కార్యక్ర మంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సయ్యద్ హఫీజ్, శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, నాయకులు సత్యప్రమోద్‌రావు, నాగరాజు, రాము లు, బంగారు రాములు, అక్రమ్, స్వామి, బస్వరాజ్ గౌడ్, బాబురావు పాల్గొన్నారు.

బీరప్ప ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు

జిల్లేడ్‌చౌదరిగూడ మండలం ఎల్కగూడ గ్రామంలో నిర్వహించిన బీరప్పస్వామి ఉత్సవాలకు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మె ల్యేను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో దర్గ రామచంద్రయ్య, జబ్బార్, వెంకటేశ్, మాన య్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి

ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి

చేవెళ్ల: ప్రతిభను గుర్తించి విద్యార్థులను ఆ రంగాల్లో ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రంలోని సత్యసాయిగ్రామర్ హైస్కూల్‌లో అభినందన్ ది కల్చరల్ ఫెస్ట్ పేరుతో శనివారం రాత్రి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎం పీపీ ఎం.విజయలక్ష్మి,జెడ్పీటీసీ ఎం.మాలతి, సర్పం చ్ శైలజ, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకటరం గారెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అను గుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని చెప్పారు. ప్రస్తుతం చిన్న పిల్లావాడు సైతం తనలోని ప్రతి భను బయటపెడుతున్నాడని అందుకు విద్యాసం స్థలు ప్రతి విద్యార్థిపై దృష్టి సారించి ప్రోత్సహిస్తే భవిష్యత్తులో రాణిస్తారని అన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థలు కేవలం వ్యాపార ధోర ణితో కాకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. మంచి విద్యను అందిస్తున్నందుకు సత్యసాయిగ్రామర్ హైస్కూల్‌లో ఇంత మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో పేద విద్యార్థులు ఎక్కు వగా ఉంటారని వారిని దృష్టిలో పెట్టుకొని ఫీజుల ఒత్తిడి లేకుండా చదువును అందించాలని సూచిం చారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం స్వరూప్‌రెడ్డి, నల్లా నాయకుడు, డైరెక్టర్లు వినితా రెడ్డి, ప్రిన్సిపాల్ కవిత, మహిళా నాయకురాళ్లు మిట్ట లతాదేవి, మమతావెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్, ఎంపీటీసీలు వసంతం, రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులు తదితరులు పాల్గొన్నారు.

కలప అక్రమ రవాణా

అడ్డుకున్న స్థానికులు
పరారైన వ్యాపారులు



వ్యాపారులు తరలిస్తున్న టేకు దుంగలు

కొందుర్గు: జిల్లేడ్‌చౌదరిగూడ మండల పరిధిలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామం నుంచి ప్రతినిత్యం కలప అక్రమ రవాణా కొనసాగుతోంది. ఆదివారం టేకు దుంగలను రవాణా చేస్తున్నారన్న సమాచారం అం దుకున్న స్థానికులు వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలో కలప వ్యాపారులకు, స్థానికులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. టేకు కలపను తీసు కొని వెళ్తున్న విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చినా సకాలంలో రాకపోవడంతో వ్యాపారులు స్థానికులను పక్కకు నెట్టి వాహనంతో ఉడాయిం చారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. పెద్ద ఎల్కిచర్ల శివారులోని అటవీ ప్రాంతం నుంచి వ్యాపారులు యథేచ్ఛగా కలప వ్యాపారాన్ని కొన సాగిస్తున్నారు. సంబంధిత అధికారుల అండదండ లతో అక్రమ కలప వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. అటవీ సంపదను కాపాడా ల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ కలప రవాణాను అడ్డుకొని వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

బూత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ లక్ష్మణ్

కేశంపేట: బూత్‌స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలో పేతం చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ లక్ష్మణ్ అన్నారు. మండల పరి ధిలోని లింగంధన, తొమ్మిదిరేకుల, కాకునూర్, నిర్దవెల్లి, మంగళిగూడ గ్రామాల్లో ఆదివారం యూత్ జోడో- బూత్ జోడో కార్యక్రమాన్ని మండల యువజన అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. బూత్ కార్యకర్తలు పార్టీ పటిష్టత కోసం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన సూచిం చారు. కార్యక్రమంలో అనుమగళ్ల రమేష్, తైదా పర్వతాలు, కోడూరు రాములు, రావుల పెం టయ్య, రాంరెడ్డి, మల్లారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, భాస్కర్, పిప్పళ్ల శ్రీనాథ్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్

వీఆర్‌వన్ ఫౌండేషన్ అధినేత వెంకటేశ్వరరెడ్డి



విద్యార్థినికి ప్రోత్సాహకం అందజేస్తున్న సభ్యులు

మంచాల: విద్యార్థులు కష్టపడి చదువుకుంటేనే మం చి భవిష్యత్ ఉంటుందని వీఆర్‌వన్ ఫౌండేషన్ అధి నేత వెంకటేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ కె.భిక్షపతి అన్నారు. ఆదివారం మంచాల మండల కేంద్రంలో వీఆర్‌వన్ ఫౌండేషన్ ద్వారా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఐ-సాట్ 2023 పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యా ర్థులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ట్యాబ్, ద్వితీయ బహుమతి స్మార్ట్ ఫోను, తృతీయ బహుమతి రూ.5వేలు, 4వ, 5వ బహుమతి రూ.3వేల నగదు అందజేశారు. ఈ పరీ క్షలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహకంగా 10వ తరగతి స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్‌రెడ్డి, మోటివేషన్ స్పీకర్ మొగులప్ప, ఆరుట్ల ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్, ఫౌండేషన్ సభ్యులు శ్రీశైలం, బాలరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా ఏవీఎన్‌రెడ్డిని గెలిపించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద్‌కుమార్

బీజేపీ నాయకుడు ఆనంద్‌కుమార్

కేశంపేట: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏవీఎన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ సీనియర్ నాయకులు పల్లె ఆనంద్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు నర్సిం హయాదవ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీగా ఏవీఎన్‌రెడ్డిని గెలిపించి, శాసనమండలికి పంపిచాలన్నారు. ప్రభు త్వంతో పోరాడి 317 జీఓ రద్దుకు బీజేపీ కృషి చేస్తుందని ఆయన చెప్పారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని, ప్రతి సంవత్సరం డీఎస్సీని నిర్వహించి నిరుద్యోగ బీఈడీ అభ్యర్థు లకు న్యాయం చేస్తామని ఆయన అన్నారు. ఉపా ధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించే నాయ కుడైన ఏవీఎన్ రెడ్డిని గెలిపించుకునేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కుమార స్వామి, శ్రీనివాసులు, పోలేపోగురాజు, గోపాల్ రెడ్డి, తిరుపతయ్య, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్మశాన వాటికను తొలగించండి

మంత్రి సబితారెడ్డిని కలిసిన దామరగిద్ద గ్రామస్తులు



మంత్రి సబితారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

చేవెళ్ల: ఎస్సీకాలనీలో ఇళ్ల మధ్యలో ఉన్న శ్మశాన వాటికను తొలగించి మాకు న్యాయం చేయాలని దామరగిద్ద గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ గ్రామ స్తులు మంత్రి సబితారెడ్డిని కోరారు. నగరంలోని మంత్రి సబితారెడ్డి నివాసంలో ఆదివారం కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే ఎస్సీ ఎస్టీ కమి షన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహ్మను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దామరగిద్ద గ్రామంలో సర్వే నం బర్ 54లో ఇళ్ల మధ్యలో ఉన్న శ్మశానవాటికలో అం త్యక్రియలు జరగకుండా చూడాలని కోరారు. ఎస్సీ కాలనీ ఇళ్ల మధ్యలో ఉన్న శ్మశానవాటికను తొలగిం చి ప్రభుత్వం కేటాయించిన వైకుంఠధామంలో అం త్యక్రియలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం వైకుంఠధామం అందరి కోసం కేటాయించిందని కానీ, కొంత మంది బీసీలు వినకుండా ఎస్సీ కాలనీలోనే అంత్యక్రియలు చేస్తామని మొండికెస్తున్నారని తెలిపారు. మీకులం మాకులం అంటూ వేరు చేసి మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కాలనీలో ఉన్న శ్మశా నవాటికను తొలగించి మాకు న్యాయం చేయాలని కోరారు. మంత్రిని, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు చిలకమర్రి నర్సింహ్మను కలిసినవారిలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మాచనపల్లి రామస్వామి, బాబుజగ్జీవన్‌రామ్ సంఘం అధ్య క్షుడు డప్పు రాజు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

కౌన్సిలర్‌కు పితృవియోగం

షాద్‌నగర్: మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు కౌన్సిలర్ బచ్చలి నర్సింహా తండ్రి బచ్చలి బాలయ్య (70) ఆదివారం తెల్లవారు జామున ఆక స్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, కౌన్సిలర్లు, టీఆ ర్ఎస్ పార్టీ నేతలు నర్సింహ్మ ఇంటికి వెళ్లి బాలయ్య భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. బాలయ్య ఆత్మకుశాంతి చేకూరాలని ఎమ్మె ల్యే ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశా రు. అదేవిధంగా బీజేపీ నేతలు శ్రీవర్ధన్‌రెడ్డి, పాల మూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందెబాబయ్యలు బాల య్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వైభవంగా కల్కిదోనగుట్ట బ్రహ్మోత్సవాలు



రథాన్ని లాగుతున్న భక్తులు

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్ కల్కిదోనగుట్ట గోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్స వాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజామున రథోత్సవాన్ని(పెద్దతేరు) ఘనం గా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై గోపాలస్వామి వారి ఉత్సవ విగ్రహాలను అధిష్టింపజేశారు. ఆలయ ధర్మకర్త సిద్ధాంతి పట్టాభిరామశర్మ స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు రథోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, ట్రస్టు చైర్మన్ పట్టాభిరామశర్మ, ఆలయ కార్యనిర్వా హక ముఖ్య సభ్యులు కృష్ణమూర్తిశర్మ, నితిన్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు పూర్తి చేయండి

ఎంపీపీ సుకన్య

యాచారం: కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన ఈజీఎస్ నిధులతో వెంటనే గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎంపీపీ కొప్పు సుకన్య ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులకు సూచించారు. ఆదివారం ఆమె మాట్లా డుతూ.. నిధులు మంజూరైన గ్రామాల్లో వారం, పది రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. మార్చిలోపు రోడ్ల పనులు ప్రారంభించి పూర్తి చేయకపోతే నిధులు వెనక్కిపోయే అవకాశం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమ న్వయంతో సీసీ రోడ్ల పనులు పూర్తిచేయాలని ఆమె సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ఉండేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

బీజేపీ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి



సాత్విక్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీజేపీ నేతలు

షాద్‌నగర్: ఇంటర్ విద్యార్థి సాత్విక్ ఆత్మహత్య ఘటనపై ఇంటర్ బోర్డు అధికారులు బోగస్ నివేదిక ఇచ్చారని, ఈ ఘటనపై ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ నియోజకవర్గ ఇన్ చార్జి శ్రీవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సా త్విక్ కుటుంబ సభ్యులను బీజేపీ నేతలు పరామ ర్శించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడు తూ.. నార్సింగ్ శ్రీ చైతన్య కళాశాల యాజమాన్యం వేధింపులు తట్టుకోలేకనే విద్యార్థి సాత్విక్ ఆత్మహ త్యకు పాల్పడ్డారని అన్నారు. ఈ ఘటనపై ప్రభు త్వం కమిటీ వేస్తే వారు బోగస్ నివేదిక ఇచ్చారని ఆరోపించారు. సాత్విక్ మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రి తరలించి పోస్టుమార్టం చేస్తే గాంధీ ఆస్ప త్రిలో చేయించారని అన్నారు. ఆత్మహత్యకు పాల్ప డిన సాత్విక్ నార్సింగ్ శ్రీ చైతన్య కళాశాలలో అడ్మిషన్ లేదని కమిటీ తేల్చిందని చెప్పిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఇలాంటి కళాశాలలపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. రాష్ట్రం ఏర్పాటు అయ్యాక కార్పొరేట్ వ్యవస్థను పూర్తిగా తొలగి స్తామని చెప్పిన సీఎం కేసీఆర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వాలు వేసిన నీరజ, చక్రపాణి కమిటీ సిఫారసులను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సాత్విక్ కుటుంబాన్ని ప్రభు త్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు బీజేపీ అం డగా ఉంటుందని వారు హామీ అన్నారు. పరా మర్శించిన వారిలో నాయకులు అందెబాబయ్య, ప్యాట అశోక్, నర్సింహ్మ తదితరులు ఉన్నారు.